# అడుక్కుదినక సేసేదేంది!

శ్రీ మాధవపెద్ది గోపాలకృష్ణగోఖలే

వూరికి ఎలపల వుండ ఆ పాడుబడ్డ కొట్టుమీన రేత్రిళ్ళు దెయ్యాలు అరుత్తా వుంటయ్యని ఆ వూరిజనం సానామంది అనుకుంటారు

రేత్తిరి పదిగెంటలయింది కారు సీకటి యాడ ఏంవుండదీ కన్నుబొడ్సుకుండా కాన్రాటంలా

ఆ కొట్టుమీన రొండు యిగ్రహాలు కూకునుండై గర్భగుళ్ళో అమ్మోర్లకి మల్లే ఒక యిగ్రహం కళ్ళు మెరుత్తా వుండయి, రెండో యిగ్రహం కళ్ళు మూసుకునుండై

"తూత్ యింత సన్నాసివూరు నే నేడా సూళ్ళా!" అంది కళ్ళు గల యిగ్రహం

"అన్ని వూళ్ళూ యిట్టనే సచ్చినై!" అంది కళ్ళుమూసుకుండ యిగ్రహం

"యింత వుప్పుగోంగూర ముద్ద దొరికి మంచీలు తాగేటప్పటికి గనమై పాయె' తిరగంగా తిరగంగా సివరకి ఆ యమ్మ కాత్తై పప్పుశారుండది కావాలా అనడుగుతే అ..పదేలనుకుంటా దొసెట్టో అటనే తాగి సల్లగా యీడకి జేరుకుంటిని "

"యిగ ఈ పానాలు యిట్ట బోవల్సిందేలే! అయినా సావటం అంటే గబిక్కున సావాలగాని, యిదేంది యిదా పద్దతి? పోనీ, ఆముసల్ది ఆడా, నేనీడా, ఆడకి వొదిలిపోద్దిశని" అంటా తుబుక్కున వుమ్మేసింది కళ్ళు గల యిగ్రహం,

"పెళ్లాం యాడన్నా వుండదా?" అంది కళ్ళు మూసుకుండ యిగ్రహం

"పెళ్లాం' మా అమ్మదప్పితే నాకెవరూ లేరు"

"నీకు ఎన్నేళ్ళం?"

"ముప్పయి"

"ఆఁ' మాటపోకడజూత్తే యాబయ్యేళ్ళకిమల్లే వుండది! బలేవోణ్ణే!" అన్నది కళ్ళు మూసుకుండ యిగ్రహం

కూసేపు ఆగిపోయినై యిగ్రహాల మాటలు

"యిదుగో. నిదరబోతుండావా?" అంది కళ్ళు మూసుకుండ యిగ్రహం కొంతలెక్క పోయినాక

"నిదర్రావటంలా నాకు" అంది కళ్లు గల యిగ్రహం.

"ఎవరన్నా యిటనే జతపడ్తావుంటారా, అదిదంటా ఏదన్నా కూసేపు మాట్టాడంది నాకు దోసదు సెప్పొద్దూ"

"నువా మాట అనకుండావుంటే యింకూసేపు జూసి నేనే అడిగేవోణ్ని అసలీ చీకటి తిక్కబుట్టిత్తుండది!"

"నాకా దిగులేంలేదులే!" అంది కళ్లు మూసుకుండ యిగ్రహం

"ఔను మరీనయం పెపంచకం ఆవజానలేంది సోకేలేమూ'"

"మీది ఏవూరేం?"

"అసలు దబ్బాదిన రెట్టపాడయితే పందెలుగు వొచ్చేశారు మా అయ్యోళ్లు"

"నందెలుగు ఏవిఁటికి రావల్సొచ్చిందీ ?"

"ఆఁ అడుక్కుదిన్ను ! యిప్పుడెందుకులే ఆ పురానం"

"అదిగో. ఆడే సిబుష్క మంటది పానం ! ఏందో యియ్యాలుండి రేపు సచ్చేదానికి- నువుగాంగా అమాటన్నావు! మంచీ సెబ్బరకొత్తే నువెంతో నేనంతే ఏమంటా ?"

' అంతేలే ఎదవబతుకులు"

"సరింకేం !"

"వుండ కొత్తైకూత్తె బూవిఁ తుడును బెట్టుకునోతే, కొత్తె బతికినవూళ్ళో సనకయినా నగుబాట్లపనవుద్దని పందెలుగో, పొందెలుగో వొచ్చేశాటు మా అయ్య" అంది కళ్ళుగల యిగ్రహం

"ఆహాఁ ! ముంగల కొత్తె బూవిఁ వుండదన్నమాట, ఎంతేం ?"

"మూడెకరాల మెట్ట"

"అబ్బా ! బాగానే తింటానికి వుండదన్నమాటా ! తాగుడుగాని ముండలుగాని మరిగాడెట్టా మీ అయ్య ?"

"చా ! మా అయ్య మంచోడు. పోవటమే నడమంత్రంగా పొయిందయితే."

"అంటే ?"

"మనగాడి సజ్జపంట బండేది మా బూవిఁలో తింటానికి కొంటానికి అదే నయమని ఏటా అసేపంట ఏసేవోళ్ళం, కొత్తపంట రాంగానే ఆ కోఁవటి సెంచయ్యకాడ మిరబగాయ బొరబగాయ తాలూకు సేసిన అప్పూ, యింకేవన్నా సిల్లర బొల్లరవి వుంటే తీర్చిబారేసి మిగతాయన్నీ పురిగట్టి బోసేది మళ్లీ వొచ్చే ఏటి పంటలొచ్చేదాకా ఆయావజాన తిండికి సరిబోతావుండాల్సిందే ఈ లోగా సెంచయ్య నాలిక బీక్కుండా ఒక్క గిద్దెడు సజ్జలన్నా బోసేదిలేదు"

"మరి యింటిముంగలకొచ్చే సెక్కురాలూ ముంతకజ్జాయం యిట్టాటియి కావల్సొంటే డబ్బులుండేయా ?"

"డబ్బుగిబ్బు మనకవసరమే వుండేది గాదు అప్పట్లో అదుగో నువ్వుజెప్పినట్టు అయ్యేయన్నా కావల్సొత్తే గిద్దో రొండుగిద్దలో సజ్జలేబోత్తే పనిగడ్సిపొయ్యేది"

"ఏడాదంతా తిండికి మటుకు బాగా సరిపొయ్యే దంటావ్ ?"

' తరుగులు పొరుగులుండా ఇబ్బంది మటు కుండేది గాదు"

"ఏడాదంతా బాకీల డక్క బోటం జూత్తె మీవూరికోఁవటి సెంచయ్య మంచోడల్లే వుందే ?"

"ఆడా ! ఆణ్ణిజూత్తేనేనాకసలు మొముట్నుంచి గిట్టేదికాదు. పందికొక్కులంటయి జూశా-అదీఆడిబుద్ది. అప్పుడో పన అప్పుడోపనంటా మాసొప్పంతా ఎత్తికెల్లి ఆళ్ళబర్రెల్ని మేపుకునేవోడు ఎప్పుడన్నా అవసరానికి అప్పుబెడ్తే సెంచయ్యోగందా అని మాఅయ్య ఆణ్ణెం అనేవోడుగాదు"

"మరిఆళ్ళబుద్ది అసువంటిదీ"

"కొత్తె ఒకేడు పంట ఎచ్చుతగ్గయితే ఒక్రొండు బత్తాలు ఎక్కువజేసుకుని బాకీ పైయ్యేటిదాకా ఆపేవోడేలే మరి వాన్దేవుడిమీన ఆదారపడుంటదిగా మన పానం ?"

"అందుట్టో మెట్టసేలయె"

"యింతకీ మారోజులు బాగుండక బోశే ఎవురేం జేత్తారు. అప్పటికేకొంత బాకీ నిల్సింది సెంచయ్యకాడ, ఒకేడు వానలు బొత్తిగా లేకపోటం, పైయ్యేటికి గాలివానలు దంచి సేలన్నీ మురుగెత్తటం వరసొరసన జరిగింది మూడో ఏటికి సెంచయ్య గబిక్కిన మొత్తం బాకీ ముంగలబెట్టి అదంతా అప్పుడి కప్పుడు కక్కకబోతే కోరుటు కెక్కిత్తానని మాఅయ్యాను పొలంపంటమీనుం డంగా నిలేశాడు యింగేం లాబంలేక బోయింది వొడ్డీలు గిడ్డీలు మొత్తంజేరి తొమ్మిదొందల రూపాయల పైసిలుక్కు మామూడెకరాల బూపి బాకీకింద కట్టుకుండాడు సెంచయ్య రొండురోజులు బోనిచ్చి మాగుడిసె వుండ స్తళం,అయిన కాడికి తెగనమ్మి ఒకరేత్రి మమ్మల నందెలుక్కు పయానం గట్టిచ్చాడు మా అయ్య అంతే రెండు మూడునెల్లుండి అయ్య జరంతో సావనే సచ్చాడనుకో" అంది కళ్ళుగల యిగ్రహం

"అరెరెరెరె ఎట్టాటి పన్జరిగిందీ! నిచ్చేపవంటి బూమి అవజాన నీలుగారి పోయిం దన్నమాట! హు!" అన్నది కళ్ళు మూసు కుండ యిగ్రహంయిశా రంగా

"మొదులు ఒల్లూ కాలూ గుల్లయి, అఎవేలు సంగతి అట్టయితే దిక్కులేదు గాని ఎప్పుడో ఏందో పోయిందానికి ఎవుడో ఏడ్చాడంట!" అన్నది కళ్ళు గల యిగ్రహం యిసిరేసినట్టు

"ఒల్లూకాలూ గీలంటండా వేందీ?"

"మరిగనేంది! అసలాడ ఏంలేందే యీకొొట్టుమీన కొచ్చి నీతో కూకుండా నంటా! యీకాల్తో గామా నాకతంతా అడ్డం గిరిగిందీ! లేకుంటే నాజనమలో ఒకణ్ణో కానీ దేబరించి ఎరుగుదునా? ఎనకటికి శాత్రం వుండదిలే, బోడిగుండు మీన గొబ్బరికాయ పడిందని! యింతకీ సెని తంతావుంటే యీ యదవకి అలి వేలు ఎట్ట దక్కుద్దిలే!" అంటావుంది కళ్ళుగల యిగ్రహం.

"ఏంది నువనేదీ?" అంది కళ్ళు మూసుకుండ యిగ్రహం.

"నా సంగతేలే!"

"ఎవురో అలివేలంటంటే ఏందబ్బా అనుకుండా"

"నందెలుగులో ఓ కుర్రదిలే."

"సానం దీత్తివే! అయితే అలివేలు వుండదన్న మాట?"

"నా బతుకు సాలా సెండాలబ్బాతు కన్నా!"

"యింకో నిమసానికి ఏం జరుగుద్దో మనికి తెలవదు గందా? మనవి వొట్టి ముదనష్టబ్బతుకులు"

"నందెలుగుల మొదట అలివేల్ను వరికోతలకాడ సూసే సూట్టం లలికే తిక్కబుట్టిందంటే నమ్ము అసలట్టాటిదీ అలివేలు యింకెవురయినా దాని ముంగల బా లా దూ రే! అల్లమ్మ రంగమ్మ- గుర్రాలుంటయి తెల్చుగా? తెగ ఎగురుద్దీ, దాంతోనే వొచ్చిం దీ సావంతా ఓనాడు ఏమయినా అయిద్దని ఎల్లి అలివేల్ను పెల్లి జేయమన్నా"

"ఏ మంది గు-రంగమ్మ?"

"యీలుగాదంది"

"ఏందీ యీలుగాందీ?"

"రంగమ్మ పెళ్ళి యీలు కాగంది"

"మరి అలివేలుకు నువ్వంటే గురేగా?"

"పది సమ్మద్ది"

"మరి రంగమ్మ ఏమంటదీ?"

"తన కూతుర్ని పోషించను నాకాడ డబ్బులేదంట"

"ఆసి యదవా-పేసీబెట్టిందే?"

"కాళ్ళకి కడాలూ, సెవులికి దుద్దులూ, ముక్కుకి పుడకలూ సేయిత్తే, ఒకఏళ నాకు గుబుల్దిరిగి ఆళ్ళమ్మాయిని వొదిలేసినా ఆటితో కొన్నాళ్ళన్నా తనకూతురు బతకొచ్చునంట"

"మరి నువేమన్నా?"

"అంటానికి నాకాడేంవుందది బూడ్డ రోజంతా కూల్జేస్తే వొచ్చిన అరనాలో అద్దరూపాయితోనో మూఅమ్మ నేను తినంగా యింకేంవుంటదాదా? అసలు మాఅయ్య పొలంగిలం సోనూకొన్ని నందెయిగు సేరేడని తెలిసే అది పేసీబెట్టింది"

"అలివేలేమంటదీ?"

"అసేమంటది, అమ్మన్జూత్తే అడలయితే ముండి-రంగమ్మని ఏంఏందో అంటా లెగిశా,"

"ఆఁ?"

"అంత రోసం గలాడివయితే యాడకన్నా ఎల్లి డబ్బు సంపాయించుకు రారాదా, అనంది రంగమ్మ ఒకయాడాది అలివేల్ని నా కోసం వుంచుతానని మాటిత్తే అటనే సంపాయిచ్చుకొత్తానన్నా వుంచుతానంది రంగమ్మ యీ యవారం తనకి నచ్చకబోయినా, ఎల్లి ఎప్పుడొత్తానో కనిబెట్టుక్కూకుంటానంది అలివేలు ఎంటనే నందెలుగును చబంగపెల్లా ఎల్లి ఎల్లి ఎల్లి ఎటనయిలేనేం సివరకి రేత్రింబగలూ పన్జేత్తే రూపాయిపావలా గిట్టుద్దని తెల్చిసాల్లే బగమంతుడా అనుకుంటా బెజవాడలో రామసెంద్రయ్యగారి ఏడ్జెన కొట్టయ ప్యాక్ట్రీలో బత్తాలుమోసే పనికి వొప్పుకుండా అది సానా పెద్ద ప్యాక్ట్రీ ఆడయిన ప్పన్లవి యింకా సానా వుంటాన రామసెంద్రయ్యగారికి ఏలకి ఏలు లాబాలుండేవి బలేచోట పడ్డాగందా, ఎటనో గట్టి ఏడెందిమాసాలు తంటాలుబడ్తే అలివేల్ని పెళ్లి జేసుకోవచ్చుగందా అనుకుంటా, రామసెంద్రయగార్ని మెప్పిత్తా, అందరికన్న మిగులుగా బొహుశావుసారు మీన సెకాసెకా బత్తా ఎంట బత్తా మోత్తా పొయ్యేవోణ్ణి తిండికి పావలా అరనాలదన్నా కరుజుపెట్టకుండా రోజుకి రూపాయో పద్దాలుగణాలో ఎనకేత్తా వచ్చా ఆవజాన రెణ్ణెల్లు గడిసేతలికి ఒళ్లు కాత్త సెట్టం మొదలెట్టింది ఆ బెజవాడ నీలు పుత్త సన్నాసి నీరుగావాలా, వొళ్లు ఎచ్చగా వుంటం మొదులుజెట్టింది పదిరోజులు వొంటిపూటే పన్జేసి కాత్తె సుమారుగా వుండమీదట మళ్లీ మామూలుగా పనిజేత్తా వొచ్చా ఒకరోజు రేత్తిరి ఎయ్యి ఏడ్జెనగపప్పు బత్తాయి మేం పదిమందిమి లోన గోతాలమీన పేరివాల్సొచ్చింది మోసే బత్తా ఏసేబత్తా - లెగిసిబోతుండయి బత్తా మీన బత్తా రేత్తిరి రొండుగంటల యాలకు నాముంగల బత్తా మోసే కోటయ్య నెత్తిన బత్తాతో నిచ్చెన సివరకంటా

(మిగతా ప్రక్క పేజీలో)